క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

పటాన్‌చెరు టౌన్: గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకం చేపడుతున్నట్టు రీజినల్ కోఆర్డినేటర్ కళ్యాణి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులలో పీహెచ్‌డీ, నెట్ అర్హత గల అభ్యర్థులు జనవరి 31లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలి వారు కోరారు. గణితం -1, కామర్స్-1, కంప్యూటర్ సైన్స్ -2, కెమిస్ట్రీ -1, జువాలజీ -1 ఉన్నట్లు పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 9912934830, 9000049142 సంప్రదించాలని పేర్కొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీపీ ప్రవీణ



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యుడు

జిన్నారం(పటాన్‌చెరు): ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గుమ్మడిదల ఎంపీపీ ప్రవీణ సూచించారు. బొంతపల్లి గ్రామంలో జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు నాగేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ అధ్యక్షుడు బాలయ్య

జోగిపేట(అందోల్): సాయిబాన్‌పేటలో రూ.10 లక్షలతో నిర్మిస్తున్న ముదిరాజ్ భవన నిర్మాణానికి, ఎస్సీ కాలనీ, బీసీ కాలనీల్లో పలు అభివృద్ధి పనులకు ఎంపీపీ అధ్యక్షుడు బాలయ్య శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సమ్మ, ఏఈఓ మొగులయ్య, పంచాయతీ కార్యదర్శి అశోక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శంకరప్ప, ప్రభాకర్, గ్రామ అధ్యక్షుడు పాండు ముదిరాజ్, నాయకులు బద్రి పోచయ్య, గడ్డం రామకృష్ణారెడ్డి, పుట్టి కిష్టయ్య, పుట్టి ప్రభాకర్, శ్రీను, అశోక్, కిషన్, రాజులు పాల్గొన్నారు.


బీజేవైఎం బాధ్యుల నియామకం



నియామకపత్రాలు అందిస్తున్న రాజశేఖర్‌గౌడ్

నారాయణఖేడ్: భారతీయ జనతా యువ మోర్చా మండలాల బాధ్యులను జిల్లా కన్వీనర్‌గా గోవిందాపురం రాజశేఖర్‌గౌడ్‌ను జిల్లా అధికార ప్రతినిధి బి.సతీష్ కుమార్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కన్వీనర్లు, కో కన్వీనర్ల వివరాలు ఇలా ఉన్నాయి. ఖేడ్ మండలానికి శివకుమార్, కనకేందర్, సిర్గాపూర్ మండలానికి నానిగౌడ్, సచిన్‌పటేల్, నిజాంపేట్‌కు సాయికిరణ్, హనుమాగౌడ్, పట్టణ కన్వీనర్‌గా లోకేష్‌స్వామి నియమితులయ్యారు. శుక్రవారం రాజశేఖర్‌గౌడ్, సతీష్‌కుమార్, ఖేడ్ అసెంబ్లీ కోకన్వీనర్ పట్నం మాణిక్, బీజేపీ దళిత మోర్చా నాయకులు ఏక్‌నాథ్ ఖేడ్‌లో నియామకపు ఉత్తర్వులు అందజేశారు.

ఎమ్మెల్సీపై చర్యలు తీసుకోవాలి



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు బొల్లారం పీఎస్ ఎదుట శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బీజేపీ నాయకులు పోలీసులకు వినతి పత్రం అందించారు. తక్షణమే పోలీసులు ఎమ్మెల్సీని అరెస్టు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవీందర్ రెడ్డి, ఆనంద్‌కృష్ణారెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల ప్రజా పరిషత్ సమావేశం

సంగారెడ్డి టౌన్ : సంగారెడ్డి మండలం సర్వసభ సమావేశాన్ని శనివారం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

అంగన్‌వాడీలకు కనీస వేతనం ఇవ్వాలి



సీడీపీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

జోగిపేట(అందోల్): అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు అన్నారు. శుక్రవారం జోగిపేటలోని సీడీపీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలకు పైగా ఐసీడీఎస్‌లో పనిచేస్తూ పేదలకు సేవలు అందిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు అంగన్‌వాడీలకు కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత వంటి సౌకర్యాలు ప్రభుత్వం కల్పించలేదన్నారు. ఈ కార్యక్రమంలో అందోల్ డివిజన్ నాయకులు డి. విద్యాసాగర్, అంగన్‌వాడీ టీచర్లు జిల్లా కార్యదర్శి మంగమ్మ, అరుణ, షేకమ్మ, స్వరూప, సావిత్రి, తుల్జమ్మ, స్వర్ణలత, మేఘమాల, ప్రమీల, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

పటాన్ చెరు టౌన్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీడీపీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సీడీపీఓ చంద్రకళకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ మాట్లాడుతూ... అంగన్‌వాడీలు 20, 30 సంవత్సరాలుగా ఐసీడీఎస్‌లో పని చేస్తున్నారని వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్లు విటలమ్మ, రాణి, జమున, సునీత, శమాదేవి, మంజుల, గాయత్రి, ప్రమీల, ఇందిరా పాల్గొన్నారు.

సదాశివపేట(సంగారెడ్డి): అంగన్‌వాడీలకు, హెల్పర్లకు కనీస వేతనం రూ.26 వేలు, గ్రాట్యూటీ చెల్లించాలని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీడీపీఓ కార్యాలయం ఎదుట వారితో ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, నాయకులు బాబురావు, రామచందర్, శశికళ, భ్రమరాంభ, ఏసుమణి పాల్గొన్నారు.

జహీరాబాద్ టౌన్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీడీపీఓ కార్యాలయం వద్ద శుక్రవారం బైటాయించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ జహీరాబాద్ డివిజన్ పరిధిలో అంగన్‌వాడీలకు డిసెంబర్ జీతాలు ఇప్పటి వరకూ ఇవ్వలేదన్నారు. వారికి కనీస వేతనం పెంచాలని ధర్నాలో కోరారు. అనంతరం సీడీపీఓకు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు శోభ, విజయలక్ష్మి, పద్మ, అనురాధ, శరణమ్మ, జగదంబా, గౌరమ్మ, అమృత, జ్యోతి, బుజ్జమ్మ ఆయాలు పాల్గొన్నారు.

నారాయణఖేడ్: కొత్తగా తీసుకువచ్చిన ఎస్‌హెచ్‌టీఎస్ యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీడీపీవో సుజాతకు వినతిపత్రం అందజేశారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



సదాశివపేట నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న రాజు, సతాని శ్రీశైలం

సదాశివపేట(సంగారెడ్డి): యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పులిమామిడిరాజు పేర్కొన్నారు. పట్టణంలోని 6వ వార్డులో కౌన్సిలర్ గుండు రవి విజేతలకు బహుమతులు అందజేశారు. కౌన్సిలర్లు పులిమామిడిరాజు, సతాని లలిత శ్రీశైలం, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల రమేష్ పాల్గొన్నారు.

పరీక్షలంటే ఆందోళన చెందొద్దు



విద్యార్థులతో బీజేపీ నాయకులు

సంగారెడ్డి మున్సిపాలిటీ: విద్యార్థులు పరీక్షలంటే ఆందోళన చెందొద్దని ప్రకృతి ఎన్విరాన్‌మెంట్ సొసైటీ కమిటీ బాధ్యుడు పవన్ ముదిరాజ్ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన 'పరీక్ష పై చర్చ' కార్యక్రమాన్ని పట్టణంలోని కరుణ హైస్కూల్లో విద్యార్థులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆర్ట్ అండ్ పెయింటింగ్‌పై పోటీ నిర్వహించి, ప్రతిభ చూపిన వారికి బహుమతులను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని ప్రణాళికాబద్ధంగా చదివాలని, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్ నర్సింలు గౌడ్, సొసైటీ రాష్ట్ర సభ్యుడు రాజేశ్వరరావు దేశ్‌పాండే, పోచారం రాములు, పట్టణ ప్రజా ప్రతినిధులు మందుల నాగరాజు, కసిని వాసు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్ గౌడ్, కార్యలయ కార్యదర్శి ఆదిత్య, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు వినోద్, నాయకులు అరవింద్, రాకేష్ గౌడ్, శివ యాదవ్, గిరిధర్ల పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించకుంటే జరిమానా



వాహన చోదకులకు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తున్న సీఐ భూపతి

జహీరాబాద్: విధిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, లేకుంటే జరిమానా తప్పదని సీఐ తోట భూపతి హెచ్చరించారు. శుక్రవారం రాత్రి 65వ జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా నడిపే వాహనాలను పోలీస్ స్టేషన్‌కి తరలించామన్నారు. హెల్మెట్ తీసుకొని తమతమ వాహనాలను తీసుకెళ్లాలని ఆయన వాహన చోదకులకు సూచించారు. మద్యం తాగి వాహనాలను నడపరాదని, డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ



కేలండర్ ఆవిష్కరిస్తున్న ఎక్సైజ్ అధికారులు

జహీరాబాద్: గౌడ సంఘం కేలండర్‌ను ఎక్సైజ్ సీఐ అశోక్‌కుమార్ ఆవిష్కరించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సై అంజిగౌడ్, గౌడ సంఘం నాయకులు డి.శ్రీనివాస్‌గౌడ్, రాజుగౌడ్, నవీన్‌గౌడ్, విఠల్‌గౌడ్, రంగయ్యగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, శివాజీ గౌడ్, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ నూతన వధూవరులకు ఆశీస్సులు

సిద్దిపేటఅర్బన్: వైయస్సార్సీపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా శుక్రవారం సిద్దిపేటలో జరిగిన వివాహానికి హాజరయ్యారు. గురువారం సిద్దిపేటకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దొంతుల వీరేశం కుమార్తె వైష్ణవి కి హైదరాబాద్‌కు చెందిన సాయిరాంకు సిద్దిపేటలో వివాహం జరిగింది. తడక జగదీశ్వర్ గుప్తా, రుక్మిణి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

◆ నర్సరీ పనులు చేపట్టాలి

కల్హేర్(నారాయణఖేడ్): హరిత హారం కింద నర్సరీ పనులు చేపట్టాలని కల్హేర్ ఎంపీడీఓ సంగ్రామ్, ఎంపీఓ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండల పరిషత్తులో సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నర్సింలు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ వేణుమాధవ్ పాల్గొన్నారు.

◆ టీఆర్ఆర్ కళాశాల ఎదుట ఆందోళన

పటాన్‌చెరు టౌన్: ఐనోల్‌లో టీఆర్ఆర్ మెడికల్ కళాశాల ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఆర్ మెడికల్ కళాశాలకు ఎన్ఎంసీ(నేషనల్ మెడికల్ కౌన్సిల్) అనుమతులు రద్దవ్వడంతో తమ పిల్లలను ఇతర కళాశాలలో చేర్చామన్నారు. కళాశాల నిర్వాహకులు మాత్రం తమకు రావలసిన ఫీజులను తిరిగి చెల్లించడం లేదన్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

◆'పేదల భూములు తీసుకోవద్దు'

మునిపల్లి(అందోల్): పేదల భూములను తీసుకోవద్దని తీన్మార్ మల్లన్న టీం సభ్యులు రమేశ్ యాదవ్ సంబంధిత అధికారులను శుక్రవారం కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగమేశ్వర, భసవేశ్వర ప్రాజెక్టులో భాగంగా పేదల భూములను సర్వే చేసి తీసుకుంటామని అధికారులు చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికే సింగూర్ ప్రాజెక్టులో సగానికి పైగా భూములను కోల్పోయామని వాటి డబ్బులే ఇప్పటికి అందలేదని రైతులు అవేధన చెందుతున్నారన్నారు. సంబంధిత అధికారులు మానవత దృక్పథంతో పునరాలోచించి పేదల భూములను తీసుకోకుండా చర్యలు చేపట్టాలన్నారు.

పట్టణ ప్రకృతి వనాన్ని శుభ్రం చేయించిన అధికారులు



పట్టణ ప్రకృతి వనాన్ని శుభ్రం చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

సాక్షి ఎఫెక్ట్..

రామచంద్రాపురం (పటాన్ చె రు): ఈ నెల 25న సాక్షి దినపత్రికలో 'చెత్త చెదారంతో పట్టణ ప్రకృతి వనం' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పట్టణ ప్రకృతి వనాన్ని సందర్శించారు. సిబ్బందితో శుభ్రం చేయించారు.

బీమా చెక్కు అందజేత



బీమా చెక్కును అందిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు): బొంతపల్లి గ్రామానికి చెందిన రైతు ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల మృతి చెందాడు. అతనికి మంజూరైన రూ. 5లక్షల బీమా చెక్కును ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్‌లు శుక్రవారం మృతుని కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన, ఎంపీటీసీ సభ్యుడు నాగేందర్‌గౌడ్, నాయకులు హుస్సేన్, శ్రీనివాస్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం



రూ.లక్ష చెక్కును అందిస్తున్న దృశ్యం

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదలలో నూతనంగా నిర్మించనున్న ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి శుక్రవారం మల్లికార్జున వైన్స్ యాజమాన్యం రూ.లక్ష విరాళం అందజేశారు. మల్కాజిగిరికి చెందిన సాయిరాజ్ అనే భక్తుడు రూ.10వేలు అందజేశారు. దేవాలయ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ నర్సింహ్మారెడ్డి కోరారు.

ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ నీరు



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ చేరిన నీరు

కల్హేర్(నారాయణఖేడ్): విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ నీరు చేరడంతో ప్రమాదకరంగా మారింది. నిజాంపేట నారాయణఖేడ్ రహదారి పక్కన మిషన్ భగీరథ పైపులైన్ పగిలి అక్కడినుంచి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ నీరు చేరుతుందని స్థానికులు, రైతులు చెబుతున్నారు. అటుగా వెళ్లే వారికి, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫీజులు మార్చే సమయంలో ప్రమాదం పొంచి ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వారు పేర్కొన్నారు.

అందరికీ కంటి పరీక్ష చేయాలి

ఎమ్మెల్యే మాణిక్‌రావు



జహీరాబాద్ టౌన్: కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్ టౌన్: అందరికీ కంటి పరీక్షలు చేయాలని, కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు పేర్కొన్నారు. 19వ వార్డు అహ్మద్‌నగర్‌లో నిర్వహించిన కంటి వెలుగు కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కంటి పరీక్షలు చేసుకొనేందుకు వచ్చిన వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మోహినోద్దిన్, తన్వీర్, యూనూస్, బాబి పాల్గొన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కంటి వెలుగు కొనసాగుతుంది. శుక్రవారం గణేష్‌పూర్, మిర్జాపూర్(బి), న్యాల్‌కల్‌లో వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి అద్దాలు, మందులు పంపిణీ చేశారు.

కల్హేర్(నారాయణఖేడ్): వాసర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీడీఓ సుజాత పరిశీలించారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. డాక్టర్ నర్సింగ్ చౌహాన్, సిబ్బంది పాల్గొన్నారు.

శంభో మహదేవ ఆలయంలో పూజలు



పూజలు నిర్వహించిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండలం దౌల్తాబాద్‌లోని శంభో మహదేవ ఆలయంలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అష్టోత్తర శతఘటభిషేకం, అగ్నిగుండాలు, బండ్ల ఊరేగింపులో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ అభివద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. శనివారం శివపార్వతుల కల్యాణం, మంగళహారతి, మంత్రపుష్పం, పాచిబండ్ల ఊరేగింపు, రథోత్సవం కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వావిలాల నరసింహులు, సర్పంచ్ కొన్యాల వెంకటేశం, ఎంపీటీసీ ఇందిరా సతీష్, బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు కిషోర్, పట్టణ అధ్యక్షుడు అజ్మత్ అలీ, నాయకులు దుర్గం గౌడ్, సురేందర్ రెడ్డి, శ్రీకాంత్, వీరేందర్, సాయి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆంజనేయస్వామి ఉత్సవాలు



స్వామి వారికి పూజలు నిర్వహిస్తున్న బ్రహ్మణులు, తదితరులు

న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలోని మిర్జాపూర్(ఎన్) గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహించిన ఆంజనేయ స్వామి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. మూడు రోజులుగా ఆలయం ఆవరణలో ధ్వజస్తంభం, నవగ్రహాలు, శిఖర ప్రతిష్ఠాపనకు సంబంధించి యజ్ఞాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదబ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. కార్యక్రమాలకు పలువురు దాతలు విరాళాలు ఇచ్చారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చి దైవదర్శనం చేసుకున్నారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన



సదాశివపేట: పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంఈఓ దండు అంజయ్య

సదాశివపేట(సంగారెడ్డి): కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన ఉంటుందని ఎంఈఓ దండు అంజయ్య పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని న్యూగవర్నమెంట్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మన ఊరు-మనబడి, మనబస్తీ-మనబడి' భాగంగా పాఠశాలను ప్రారంభోత్సవానికి సిద్ధం చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కీర్తన, సీఆర్పీలు రాజేశ్వర్, కల్పన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

పటాన్‌చెరు టౌన్: ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శ్రుకవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేస్తామని సీఎం గతంలో హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకెళ్తానని వారికి హామీ ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడు పాండు, కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇన్‌చార్జి మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టీబీ రోగులకు న్యూట్రీషన్ కిట్ అందజేత



టీబీ రోగి కుటుంబానికి న్యూట్రీషన్ కిట్‌ను అందజేస్తున్న దృశ్యం

జోగిపేట(అందోల్): జోగిపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో టీబీ రోగులకు న్యూట్రీ షన్ కిట్‌ను అందజేస్తున్నట్లు క్లబ్ జిల్లా చైర్మెన్ డాక్టర్ అనంతరెడ్డి, క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజులకు సరిపోను న్యూట్రీ షన్ ఫుడ్ అందజేస్తున్నామన్నారు. జోన్ చైర్మన్ స్వంత ఖర్చులతో ముస్లాపూర్ గ్రామానికి చెందిన స్వరూపకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ట్రెజరర్ చంద్రశేఖర్, సభ్యులు జి.సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



చిన్నారిని పరీక్షిస్తున్న డాక్టర్ గిరిజ షెట్కార్

నారాయణఖేడ్: ఉచిత వైద్య శిబిరానికి విశేషస్పందన వచ్చిందని మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం నిజాంపేట్‌లోని పాత పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఆయన శివచంద్రషెట్కార్ స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి 120మంది పిల్లలు పరీక్షలు చేయించుకున్నారన్నారు. పిల్లల వైద్యనిపుణురాలు డాక్టర్ గిరిజ షెట్కార్ పిల్లలను పరీక్షించారు. అనంతరం అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాల్‌కిషన్, కాంగ్రెస్ నాయకులు తాహెర్, లింగారెడ్డి, రాధాకిషన్, చరణ్, సాయిలు, హన్మంతు, హమీద్‌ఖాన్, కృష్ణ పాల్గొన్నారు.